ఆర్టీసీ విలీనం వెనుక మతలబు!

హైదరాబాద్, ఆగస్టు 04 (న్యూస్ పల్స్): నూతన రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్ళలో.. కార్పొరేషన్‌లను ప్రభుత్వంలో కలుపుకోవడం అంటే ఆశామాషీగా ఉందా? అది జరిగే పని అనుకుంటున్నారా? ఈ భూగోళం ఉన్నంత వరకూ ఈ ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కాదని నాడు బల్లగుద్ది చెప్పారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్. తొమ్మిదేళ్ళ తర్వాత అదే సీఎం.. టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్టు ప్రకటించారు. 53 మంది కార్మికులను కోల్పోయి.. దాదాపు 47 రోజుల పాటు ఉధృతంగా జరిగిన ఆర్టీసీ కార్మికుల సమ్మె.. చివరికి దిక్కుతోచని సమయంలో కాంప్రమైజ్ అయిపోయింది. నాటి నుంచి నేటివరకూ ఆర్టీసీ ఉద్యోగులు స్వాభిమానం కోల్పోయి బ్రతుకీడుస్తున్న పరిస్థితులు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేరుస్తారని ఆశగా ఎదురుచూసి చివరికి ఆగమ్యగోచర పరిస్థితులు వచ్చేసరికి ప్రతీ ఆర్టీసీ కార్మికుడు గత్యంతరం లేక విధికి తలొంచేసారు. తొమ్మిదేళ్ళ తర్వాత వాళ్ళ జీవితాలలో అనుకోని మలుపు చోటుచేసుకుంది. జూలై 31న రాష్ట్ర కేబినెట్ మీటింగ్‌లో అతఈఎస్ఆర్టీసిని ప్రభుత్వ రంగంలోకి విలీనం చేస్తున్నట్టు క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. అందుకుగానూ ఓ కమిటీని వేసి త్వరలో ప్రక్రియ మొదలవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. క్యాబినెట్ తీసుకున్న ఈ నిర్ణయం వెనుక బీఆర్ఎస్ ఓట్ బ్యాంక్ పాలిటిక్స్‌కి ప్లాన్ వేసిందని విమర్శలు వెల్లువెత్తాయి. 43 వేల మంది ఆర్టీసీ కార్మికలను గత్యంతరం లేమ తమ ఓట్ల లబ్దికోసం తిరిగి పావులుగా వాడుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. తొమ్మిదేళ్ళలో ఎప్పుడూ లేనిది, అసలు ఉద్యమం అంటే ఏంటో అని నీరుగారిపోయి ఉన్న కార్మికులకు తిరిగి ఆశలు రేపడం ఏంటని ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నాయి ప్రతిపక్షాలు. వంద రోజుల్లో ఎన్నికలు ఉండగా.. ఈ సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఆశ చూపి.. ఎన్నికల కోడ్ సమయానికి ప్రక్రియని నిలిపివేసి వాళ్ళ ఓట్ల కోసం కేసీఆర్ డ్రామాకు తెరతీశారని సర్వత్రా చర్చలు జరుగుతున్నాయి ఓవైపు 43 వేల కుటుంబాల ఓట్ల కోసం కేసీఆర్ టీఎస్ఆర్టీసిని పావులా వాడుకుంటున్నారు అని అనుకున్నా.. రాష్ట్రంలో టీఎస్ఆర్టీసి ఆస్తుల విలువ లక్ష కోట్ల వరకూ ఉండవచ్చనేది అంచనా. ఉద్యమం తొలినాళ్లలో వీటి విలువ పదివేల కోట్ల మేర ఉండేవని నాటి అంచనా. ప్రస్తుతం రాష్ట్ర ఖజానాకు భారీగానే తూట్లు పడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ అంచనాలను పటాపంచలు చేసి ప్రభుత్వ బడ్జెట్ పై గుదిబండగా మారింది. పాలన కొనసాగించడానికి ఏటా వేలకోట్ల అదనపు భారం అప్పుల రూపంలో ప్రజలపై పడుతోంది. దీనంతటికీ కారణం కేసీఆర్ తప్పుడు తడకల ప్రాజెక్ట్‌లూ స్కీమ్‌లే అని వివిధ వర్గాల వాళ్ళు ఎద్దేవా చేస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ఎన్నికల ఖర్చుల కోసం ఆర్టీసీ ఆస్తులను అమ్ముకునే కుట్ర చేస్తున్నారేమో అన్న అనుమానాలు రేగుతున్నాయి. గత తొమ్మిదేళ్ళలో ఆర్టీసీ ఎదురుకున్న ఇబ్బందులతో ఏటా ఆ రంగం వల్ల ప్రభుత్వానికి కలిగే నష్టాలు క్రమేణా తగ్గుముఖం పట్టాయి. గత ఏడాది టీఎస్ఆర్టీసి 5879 కోట్ల వ్యాపారాన్ని చూసింది. రవాణా, పార్సల్ సర్వీసస్ రంగంలో ఆర్టీసీ గత మూడేళ్ళలో గుణాత్మక విప్లవాన్ని చూసింది. దాంతో టీఎస్ఆర్టీసీ వల్ల ప్రభుత్వం పై పడుతున్న భారం కూడా తగ్గుముఖం పట్టింది. బహుషా ఈ పరిణామంతోనే కేసీఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ప్రేరేపించింది అనుకోవచ్చు. కానీ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విలువైన ఆస్తులను పరిగణిస్తే వాటిని ఆసరా చేసుకోవాలనే కాంక్షతో కేసీఆర్ క్యాబినెట్ విలీనం పై నిర్ణయం తీసుకుందని కూడా అనిపిస్తుంది. 15 వందల ఎకరాల మేర బస్ డిపోలు, బస్ స్టాపులు, స్టాఫ్ క్వాటర్స్‌లు, జోనల్ వర్క్‌షాపులు, బాడీ బిల్డింగ్ యూనిట్‌లు, స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్, హాస్పిటల్ ఇతరత్రా అసెట్లు టీఎస్ఆర్టీసి సొంతం. వాటి విలువ దాదాపు లక్ష కోట్లు. టీఎస్ క్యాబినెట్‌లో ఆర్టీసీ విలీనం పై విదివిధానాల కమిటీని ఏర్పాటు చేయాలనే తొలుత నిర్ణయం తీసుకున్నారు. 43 వేల మంది కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారుతున్నప్పటికీ.. ప్రస్తుత రవాణా రంగ ఆస్తుల విషయంలో ప్రభుత్వం ఏ వైఖరిని ప్రదర్శిస్తుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న తీవ్ర వ్యతిరేకత దృష్ట్యా.. 43 వేల కార్మిక కుటుంబాల ఓట్ల కోసమే ఈ ఎత్తుగడ వేసారని కూడా అనిపిస్తుంది. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ.. కమిటీని వేసి కార్మికులలో ఆశ రేపి తర్వాత మొండి చేయి చూపుతారేమో అనడంలో కూడా సందేహం లేదు.

ఒకే ఒక్క ఛాన్స్ అంటున్న బీసీ నేతలు

నల్గొండ, ఆగస్టు 04 (న్యూస్ పల్స్): అసెంబ్లీ ఎన్నికల టైం దగ్గరపడుతున్న వేళ ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల్లోని బీసీ నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. బీసీ వాదాన్ని ప్రత్యేకంగా తెరపైకి తీసుకొచ్చే పనిలో పడ్డారు. త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలకు వేదిక కాబోతుంది తెలంగాణ. ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ ఆ మూడ్ లోకి వెళ్లిపోయాయి. వ్యూహాలు, ప్రతివ్యూహాలను సిద్ధం చేస్తూ.... పొలిటికల్ హీట్ ను పెంచుతున్నాయి. దాదాపు ప్రతిపక్షాలన్నీ బీఆర్ఎస్ ను ఓ రేంజ్ లో టార్గెట్ చేస్తున్నాయి. మూడోసారి కూడా తామే గెలుస్తామన్న ధీమాలో ఉంది గులాబీ పార్టీ. మరోవైపు నేతలు పార్టీలు మారిపోతున్నారు. అటు నుంచి ఇటు నుంచి అటు అన్నట్లు ఉంది తాజా పరిస్థితి. ఇదిలా ఉంటే...ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నేతలు బీసీ వాదాన్ని తెరపైకి తీసుకువస్తున్నారు. ఈసారి తమకు ఎలాగైనా ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. ఈ మధ్యనే కాంగ్రెస్ లోని కీలక నేతలు సమావేశాలు కూడా నిర్వహించుకున్న సీన్లు కనిపించాయి. ఇక అధికార బీఆర్ఎస్ లోని నేతలు కూడా... టికెట్లపై ఆశలు పెంచుకుంటున్నారు. వన్ ఛాన్స్ ప్లీజ్ అంటూ హైకమాండ్ పెద్దలను ప్రసన్నం చేసుకుంటున్నారు. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాల్లో బీసీ వాదం ప్రధానంగా తెరపైకి వస్తోంది. ఫలితంగా.... నల్గొండ రాజకీయం రసవత్తరంగా మారుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నియోజకవర్గాలను చూస్తే ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ సెగ్మెంట్లు మినహాయిస్తే మిగిలినవి 9 జనరల్ స్థానాలు ఉన్నాయి. కాంగ్రెస్ పరంగా చూస్తే... ఇందులో ఉన్న మెజార్టీ సీట్లు కీలక నేతల చేతుల్లో ఉన్నాయి. కోదాడ, హుజూర్ నగర్ తమ అడ్డాలుగా చెప్పుకుంటున్నారు ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు, ఇక సాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో జానారెడ్డి, నల్గొండ, మునుగోడు, భువనగిరి సీట్లపై ఎంపీ కోమటిరెడ్డి ఆధిపత్యం చెలాయిస్తున్నారు. ఇక సూర్యాపేటలో దామోదర్ రెడ్డి, పటేల్ రమేశ్ రెడ్డి వంటి నేతలు ఉన్నారు. ఈ నేపథ్యంలో... ఆయా నియోజకవర్గాల్లో బీసీ నేతలు సరికొత్త డిమాండ్ ను తెరపైకి తీసుకువస్తున్నారు. ఈ ఒక్కసారైనా తమకు ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. మునుగోడుకు సంబంధించి పద్మశాలి సామాజికవర్గానికి చెందిన కైలాస్ నేత టికెట్ ఆశిస్తున్నారు. ఓయూ విద్యార్థి నేతగా కూడా గుర్తింపు ఉన్న తనకు ఈసారి టికెట్ ఇవ్వాలని అధినాయకత్వాన్ని కోరుతున్నారు. ఆలేరులో చూస్తే... బీర్ల అయిలయ్య కూడా టికెట్ రేసులో ఉన్నారు. ప్రధానంగా భువనగిరి పార్లమెంట్ పరిధిలో బీసీల జనాభా ఎక్కువగా ఉంది. ఫలితంగా ఈ పరిధిలో రాజకీయాలు చేస్తున్న పొన్నాల లక్ష్మయ్య, చెరుకు సుధాకర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు వంటి నేతలు బీసీ కోటాలో సీట్లు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే... ఉదయపూర్ డిక్లరేషన్ కూడా అమలు చేయాలని నల్గొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ బీసీ నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక అధికార పార్టీలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. మునుగోడు ఉపఎన్నికల వేళ బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి టికెట్ ఇవ్వాలని భావించినప్పటికీ అలా జరగలేదు. అయితే ఈసారి మాత్రం... ఇక్కడ్నుంచి బీసీకే టికెట్ ఇవ్వాలని స్థానిక నేతలు కోరుతున్నారు. నారాబోయిన రవి ముదిరాజ్, కర్నె ప్రభాకర్ తో పాటు కొద్దిరోజుల కిందట బీఆర్ఎస్ లో చేరిన పల్లె రవి కుమార్ గౌడ్ కూడా గులాబీ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. ఇక సాగర్ లో చూస్తే... నోముల భగత్ కు కాకుండా స్థానికులమైన తమకు ఈసారి ఛాన్స్ ఇవ్వాలని గురువయ్య యాదవ్, రంజిత్ యాదవ్ వంటి నేతలు కోరుతున్నారు. ఇప్పటికే గ్రౌండ్ ప్రిపరేషన్ చేసుకుంటున్నారు. ఇక నల్గొండ నియోజకవర్గంలో కూడా కంచర్లకు ధీటుగా మరో బీసీ నేత కూడా తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇక కోదాడ నియోజకవర్గంలో వనపర్తి లక్ష్మీనారాయణ ఉన్నారు. ఈయన పెరిక సామాజిక వర్గంలో బలమైన నేతగా ఉన్నారు. లక్ష్మీనారాయణ భార్య శిరీష కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్‌గా కొనసాగుతున్నారు. ఇక్కడ పెరిక సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉన్నాయని... ఈసారి తనకు టికెట్ ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. హుజూర్ నగర్‌లో పిల్లుట్ల రఘు, కోదాడలో అంజి యాదవ్ వంటి నేతలు ఇండిపెండెంట్ గా ముందుకెళ్తున్నారు. తమకు ఏదైనా ప్రధాన పార్టీ టికెట్ ఇస్తే బరిలో నిలవాలని... ఇవ్వకున్నా స్వతంత్రంగానైనా పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. మొత్తంగా ఎన్నికలకు ముందే కులాల వారీగా ఎవరికి వారు ప్రయత్నాలు చేసుకునే పనిలో పడ్డారు నేతలు. దీనికి బీసీ వాదాన్ని జోడిస్తూ.... అధినాయకత్వాలను ఆలోచనలో పడేయాలని, ఎలాగైనా టికెట్ ఛాన్స్ కొట్టాలని చూస్తున్నారు. అయితే ఆయా నేతల ప్రయత్నాలను పార్టీ అధినాయకత్వాలు ఎలా చూస్తాయనేది చూడాలి..!

కోకాపేటలో ఎకరం 100 కోట్లు

300 కోట్ల పెట్టుబడికి 1700 కోట్ల లాభం



(రాయలసీమ సమయం ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 04: హైదరాబాద్ లో భూముల ధరలు చరిత్ర సృష్టించాయి. హెచ్ఎండీఏ కోకాపేట ఏరియాలో – నియోపోలిస్ ఫేజ్–2 భూముల వేలం నేడు ప్రభుత్వం చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ వేలంలో వివిధ కంపెనీలు భూము లను భారీ రేటు చెల్లించి దక్కించు కున్నాయి. చరిత్రలో అత్యధికంగా ఎకరం రూ. 100 కోట్ల ధర దాటింది. ఇంత భారీ స్థాయిలో ధర పలకడం సంచలనంగా మారింది. నియో పోలిస్‌లో తెలంగాణ ప్రభుత్వం ఎకరం భూమి ధర రూ.35 కోట్లుగా బిడ్డింగ్ ప్రారంభ ధరను తొలుత నిర్ణయించింది. ఈ వేలంలో దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పోటీ పడగా, ఉదయం నుంచి వివిధ ప్లాట్లు భారీ మొత్తానికి అమ్ముడు పోయాయి. సాయంత్రానికి ఈ వేలంలో అత్యధికంగా ఎకరం భూమి రేటు రూ.100.75 కోట్లతో పాడుకొని మరీ ఓ సంస్థ దక్కించుకుంది. అతి తక్కువ ధరే రూ.51.75 కోట్లు పలకడం విశేషం. కోకాపేటలోని నియోపోలిస్ ఫేజ్ – 2 హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో కోకా పేట భూముల వేలాన్ని నిర్వహించారు. 45.33 ఎకరాల్లోని ఏడు ప్లాట్లను హెచ్ఎండీ వేలం వేసింది. ప్లాటు కనీస విస్తీర్ణం 3.9 ఎకరాల నుంచి 9.1 ఎకరాలుగా ఉంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎంఎస్‌టీసీ ఈ వేలం కార్యక్రమం నిర్వహించింది. దీంట్లో ఆన్‌లైన్‌లో కూడా పాల్గొనే అవకాశాన్ని కల్పించారు. ప్రభుత్వ ధర ఒక ఎకరానికి రూ.35 కోట్లుగా నిర్ణయిం చారు. ఇలా నియోపోలిస్ ఫేజ్ – 2లోని 6, 7, 8, 9 ప్లాట్ల వేలం ద్వారా హెచ్ఎండీఏకు రూ. 1,532.50 కోట్ల మేర ఊహించని ఆదాయం ఖజానాకు చేరబోతోంది. గురువారం (ఆగస్టు 3) ఉదయమే 26.86 ఎకరాలకు వేలం పూర్తికాగా, దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పోటీలు పడి మరీ కొనుక్కున్నాయి. మైహోం, షాపూర్‌జీ పల్లోంజీ, ఎన్‌సీసీ, రాజపుష్ప లాంటి పేరొందిన రియల్ ఎస్టేట్ సంస్థలు వేలంలో పాల్గొన్నా యి. సాయంత్రం నుంచి 10, 11, 14 నెంబరు ప్లాట్ల వేలం జరిగింది. ఈ మూడు ప్లాట్ల విస్తీర్ణం 18.47 ఎకరాలు. వీటిలో 10వ నెంబరు ప్లాటు చారిత్రాత్మక ధర పలికి.. ఎకరం రూ. 100.75 కోట్ల ధర పలికింది. 3.6 ఎకరాల్లో ఈ పదో నెంబరు ప్లాటు ఉంది. ఈ ఒక్క పదో నెంబరు ప్లాటు వల్లనే రూ.360 కోట్లకు పైగా ఆదాయం సమకూ రింది. హైదరాబాద్ చరిత్రలో ఇదే అత్యధిక ధర అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. కోకాపేటలో అభివృద్ధి చేసిన లే అవుట్ కోసం హెచ్ఎండీఏ సుమారు రూ. 300 కోట్ల రూపాయలను వెచ్చించి అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, ఇతర మౌలిక వసతులను కల్పిస్తున్నది. సుమారు 41 ఎకరాలను రకరకాల వసతుల కోసమే కేటాయించారు. లేఅవుట్‌లోని రోడ్లన్నీ 45 మీటర్ల వెడల్పుతో 8 లేన్ల రహదారి, 36 మీటర్ల వెడల్పుతో 6 లేన్ల రహదారుల నిర్మాణాన్ని చేపట్టారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధిచేసిన కోకాపేట నియోపోలిస్ లేఅవుట్‌లో ప్లాట్లు కొంత కాలంగా వేలం వస్తున్నారు. 2021లో మొదటి ఆన్‌లైన్ వేలం నిర్వహించారు. మొత్తం దాదాపు 50 ఎకరాల విస్తీర్ణం కలిగిన 8 ప్లాట్లను వేలం వేశారు. అప్పట్లో ఎకరం కనీస ధర రూ.25 కోట్లు నిర్ణయించగా, బిడ్డర్లు పోటీ పడి మరీ స్థలాలను దక్కించుకున్నారు. ఇందులో ఎకరానికి కనిష్ఠంగా రూ.31.2 కోట్లు పలకగా, గరిష్ఠ ధర రూ.60.2 కోట్లు పలికింది.

గెలుపు కోసం కసరత్తులు

(రాయలసీమ సమయం ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 04: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో దూకుడు మీద ఉన్న కాంగ్రెస్ పార్టీ.. మరికొన్ని నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారించింది. 2024 ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటినుంచే వ్యూహాలకు పదునుపెడుతోంది. అందులో భాగంగా ఈ ఏడాది చివరిలో ఎన్నికలు జరిగే రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలకు స్క్రీనింగ్ కమిటీలను నియమించింది. ఓ రకంగా ఎన్నికల ప్రకటన రాకముందే.. ఏఐసిసి ఈ కమిటీలను ప్రకటించడంతో ద్వారా ఇక ఎన్నికల బరిలో దిగాలంటూ కేడర్‌కి ఇన్‌డైరెక్ట్‌గా పిలుపునిచ్చినట్టేనని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటికే.. కాంగ్రెస్ పార్టీ కసరత్తులను పూర్తిచేసింది. ఎన్నికల రోడ్ మ్యాప్.. హామీలు, టికెట్లు ఇలా ప్రతీ అంశంపై పూర్తిగా ఫోకస్ పెట్టి.. సుదీర్ఘంగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటోంది. ఇటీవల కాలంలో అసెంబ్లీ టికెట్లకు సంబంధించి రకరకాల వదంతులు వినిపిస్తున్న నేపథ్యంలో అలాంటిదేమీ లేదంటూ క్లారిటీ ఇచ్చిన అధిష్టానం.. సర్వేల ప్రకారమే టికెట్ల కేటాయింపు ఉంటుందని స్పష్టంచేసింది. ఈ క్రమంలోనే ఏఐసిసి స్క్రీనింగ్ కమిటీలను ప్రకటించి.. కొత్త సందేశాన్నిచ్చింది. ఎన్నికల్లో అభ్యర్థుల ఖరారు, టికెట్ల పంపిణీలో స్క్రీనింగ్ కమిటీ పాత్ర కీలకంకానుంది. తెలంగాణ స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్‌గా కే. మురళీధరన్ నియమించింది. ఇక సభ్యులుగా బాబా సిద్ధిఖ్, జిగ్నేశ్ మేవానీ నియమించారు. దాంతోపాటు ఎక్స్‌అఫిషియో సభ్యులుగా రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాణిక్‌రావు ఠాక్రే , ఏఐసీసీ ఇంఛార్జి సెక్రటరీలను ప్రకటించింది. తెలంగాణ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీలో ఉత్తమ్ కుమార్ రెడ్డికి చోటు కల్పించడం ద్వారా కాంగ్రెస్ అధిష్టానం కొత్త సందేశం పంపింది. స్క్రీనింగ్ కమిటీల్లో ఏ రాష్ట్రంలోనూ ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు లేరు. తెలంగాణను ప్రత్యేకంగా పరిగణిస్తూ ఉత్తమ్‌కు చోటు కల్పించారు. ఉత్తమ్ పార్టీ వీడి వెళ్తారంటూ జరిగిన ప్రచారాన్ని పట్టించుకోని అధిష్టానం స్క్రీనింగ్ కమిటీ మెంబర్‌గా చేర్చింది. దీంతోపాటు టికెట్ల విషయంపై ఎవ్వరూ మాట్లాడవద్దంటూ కూడా హైకమాండ్ సూచించినట్లు తెలుస్తోంది. గతంలో చెప్పిన దాని ప్రకారమే టికెట్ల కేటాయింపు ఉంటుందని.. ప్రజల్లో ఉండాలంటూ నేతలకు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం..అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటికే ప్రత్యేకంగా ఎన్నికల కమిటీని ప్రకటించింది హైకమాండ్. టీ పీసీసీ అధ్యక్షుడు రేవం త్‌రెడ్డిని ఛైర్మన్‌గా నియమించింది. మొత్తం 26 మందితో కమిటీ ఉండగా.. పార్టీలోని పలువురు సీనియర్ నేతలకు చోటు కల్పించింది. 2024లో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోంది. కర్ణాటక ఫలితాల తర్వాత పూర్తిగా రూట్ మార్చిన కాంగ్రెస్ వడివడిగా అడుగులు వేస్తోంది. ఆ క్రమంలోనే కమిటీలు, ఇంచార్జ్‌లకు బాధ్యత అప్పగిస్తోంది.

బీజేపీ వార్ రూమ్ రెడీ...

(రాయలసీమ సమయం ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 04: భారతీయ జనతా పార్టీలో రెండు రకాల నేతలుంటారు. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా.. సీనియర్ నేతలుగా చెలామణి అవుతూ ఉంటారు. పెద్దపెద్ద పదవులు కూడా పొందుతూంటారు. కానీ ఈ సారి అలాంటి చాన్స్ ఎవరికీ ఇవ్వకూడదని బీజేపీ హైకమాండ్ నిర్ణయించుకుంది. ఈ సారి సీనియర్లు అందరూ బరిలోకి దిగేలా ప్లాన్ చేస్తోంది. ఇందు కోసం నియోజకవర్గాల చాయిస్ కూడా వారికే ఇచ్చిందన్న ప్రచారం జరుగుతోంది. బీజేపీలో పెద్ద పదవుల్లో ఉన్న తెలంగాణ నేతలంతా అసెంబ్లీ బరిలోకి దిగనున్నారు. కేంద్ర మంత్రి అయినా సరే, ఎంపీలు అయినా సరే జాతీయ స్థాయిలో ఏ హోదాలో ఉన్నవారైనా సరే అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగాల్సిందేనంటూ అమిత్ షా దిశానిర్దేశం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మిషన్ 75 టార్గెట్‌ను బీజేపీ పెట్టుకుంది. గెలిచే అవకాశమున్న 75 స్థానాలను గుర్తించడంతోపాటు 50 మంది కీలక నేతలను గుర్తించి ఎన్నికలకు సిద్ధమయ్యేలా ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని హైకమాండ్ ఆదేశించింది. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను ఎదుర్కొనేందుకు రాజకీయం ఎలా చేయాలి.. ప్రజలకు ఎలా చేరువ కావాలో ఓ ప్రత్యేకమైన టీమ్ బీజేపీ కోసం పని చేస్తోంది. తెలంగాణ బీజేపీ ఆపరేషన్స్ అన్నీ ఇకపై ఢిల్లీ నుంచే జరిగేలా తెలంగాణ బీజేపీ వార్ రూమ్ ఏర్పాటు చేశారు. అక్కడ్నుంచి వచ్చే ఆదేశాల మేరకే ఇక్కడ పని చేయాల్సి ఉంటుంది. వ్యూహాలు పన్నడంలో బీజేపకి తిరుగు ఉండదు. గుడ్డి ఎద్దు చేలో పడినట్లుగా రాజకీయాలు అసలు చేయరు. తెలంగాణ పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి.. విశ్లేషించి.. బీజేపీ ముందుకు ఎలా రావాలన్న అంశంపై పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. ఎప్పుడు ఏ అంశంపై స్పందించాలి.. ఎవరు ప్రెస్ మీట్ పెట్టాలన్న అంశంపై కూడా దిశానిర్దేశం చేస్తారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. అమిత్ షా తెలంగాణలో బీజేపీ గెలవడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.. ఆయన వ్యక్తిగతంగా తెలంగాణను ఓ లక్ష్యంగా పెట్టుకోవడంతో.. ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నారు. పార్టీలో చేరికల విషయంలోనూ ఆయన ముందు ముందు ప్రత్యేకమైన ఆపరేషన్లు ప్లాన్ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేస్తున్న బీజేపీ క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన 119 మంది ఎమ్మెల్యేలను రంగంలోకి దింపుతోంది. ఈ నెల 20 నుంచి ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ఎమ్మెల్యేలు వచ్చి ఆయా నియోజకవర్గాలలో పర్యటించనున్నారు. నియోజక వర్గాల్లో వాస్తవ పరిస్థితిని నివేదిక ద్వారా బీజేపీ జాతీయ నాయకత్వానికి అందజేయనున్నారు. ఇప్పటికే ఆరెస్సెస్ కు చెందిన టీములు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నాయి. అలాగే ప్రచారక్‌లూ సైలెంట్‌గా తమ పని తాము చేసుకుంటున్నారు. బీజేపీ చాపకింద నీరులా విస్తరిస్తోందని.. బయట జరిగే ప్రచారానికి.. బీజేపీ చేస్తున్న పనులకు పొంతన ఉండదని ఆ పార్టీ నేతలంటున్నారు.

తిరుపతిలో నలుగురు అమ్మాయిలు మిస్సింగ్

తిరుపతి, ఆగస్టు 04 (న్యూస్ పల్స్): ఒకే రోజు నలుగురు అమ్మాయిల మిస్సింగ్ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కలకలం రేపుతోంది. జిల్లాలోని వేరు వేరు ప్రాంతాల్లో అమ్మాయిలు కనబడకుండా పోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. అమ్మాయిల మిస్సింగ్ పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తిరుపతి జిల్లా నారాయణవనంకు చెందిన మౌనిక బుధవారం రాత్రి నుండి కనిపించడం లేదు. ఆమె కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతకడంతో పాటు బంధువుల ఇంటికేమైనా పోయిందేమోనని కుటుంబ సభ్యులు ఆరా తీశారు. ఎక్కడా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఇక చిత్తూరు పట్టణంలోనూ ఇలాగే మరో యువతి కనిపించకుండా పోయింది. చిత్తూరు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే రితిక గురువారం నుండి కనిపించడం లేదు. ఆమె ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇదే చిత్తూరు జిల్లా వి.కోట ప్రాంతానికి చెందిన కోమల, పుంగనూరుకు చెందిన ఝాన్సీ కూడా బుధవారం నుంచి కనిపించడం లేదు. ఇలా ఒకేరోజు నలుగురు అమ్మాయిలు మిస్సవడం అనేక అనుమానాలకు రేకెత్తిస్తోంది. అమ్మాయిలను ఎవరైనా కిడ్నాప్ చేసి ఏదైనా అఘాయిత్యానికి పాల్పడ్డారా? లేక ఏదైనా ప్రమాదంలో చిక్కుకున్నారా? అన్న అనేక అనుమానాలు కలుగుతున్నాయి.

ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: 15వ అంతస్తు, పి ఎస్ శ్రీజన్ టెక్ పార్క్, ప్లాట్ నం. 52, బ్లాక్ డిఎన్, సెక్టార్ V, సాల్ట్ లేక్ సిటి, కోల్‌కతా 700 091, జిల్లా 24-పరగణాస్ నార్త్.
CIN No.: U65910WB1993FLC060810
బ్రాంచ్ ఆఫీస్: విజయవాడ

L&T Finance

తనఖాగా ఉంచిన ఆస్తి విక్రయానికి బహిరంగ వేలం

ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002లోని 54) అమలు కింద మరియు సదరు చట్టం కింద దఖలైన అధికారాలను వినియోగించుకుని ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తన బకాయిలను మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులు తదితర వాటిని రికవరి చేసేందుకు ఈ కింది ఆస్తిని "ఎక్కడ ఉన్నది అక్కడ ప్రాతిపదికన" మరియు "ఏ స్థితిలో ఉన్నది ఆ స్థితి"లో "బహిరంగ వేలం" ద్వారా వేలం నిర్వహిస్తున్నారు.

అసలు రుణగ్రహీత పేరు	సెక్యూరిటీగా ఉంచిన ఆస్తి	లోన్ అకౌంట్ నంబరు	భౌతిక స్వాధీనం చేసుకోవడమైనది	ధరావతు సొమ్ము ఆర్పిలో 10% లేదా ఎక్కువ (రూ.)	02.08.2023 నాటికి చెల్లించవలసివున్న మొత్తం బకాయి	రిజర్వు ధర (రూ.)	తనిఖీ తేదీ	వేలం తేదీ మరియు సమయం
1. మన్నెపుల ప్రదీప్ 2. మంజునాథ యాడ్స్	ఆస్తి చిరునామా – ఫ్లాట్ నం.4 మరియు 5 పార్ట్, డోర్ నం.42-4-127, 121.33 చదరపు గజాలు లేదా 101.44 చదరపు మీటర్ల కొలతలు గల బేరింగ్ నం.21/5, ర్యా 363, 1వ వీధి రామకృష్ణాపురం, ముత్యాలంపాడు, దేవి నగర్, విజయవాడ కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, కృష్ణా ఇండియా – 520003. మొత్తం భూమి సరిహద్దులు: తూర్పు: రోడ్డు; పశ్చిమం: రామకృష్ణ ఆస్తి; ఉత్తరం: ఇతరుల ఆస్తి; దక్షిణం: మర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి ఆస్తి	H1843406 09190732 57/H1843 40609190 73257L/H 18434060 91907325 7G	09/06/2022	రూ. 2,45,137.40/-	రూ. 3,134,173.00/-	రూ. 24,51,374/-	17.08.2023	22.08.2023

బహిరంగ వేలం నియమ నిబంధనలు

1. ఇ-వేలం అమ్మకాలు అధికారిత ఆఫీసర్ ద్వారా ఆన్‌లైన్‌లో https://sarfaesi.E-auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా SARFAESI చట్టం యొక్క నిబంధనల ప్రకారం ఎయిడ్ మరియు పబ్లిక్ ఇ-వేలం విధానం ద్వారా నిర్వహిస్తున్నారు.
2. ఇక్కడ పైన వివరించిన తేదీ మరియు సమయంలో బహిరంగ ఇ-వేలం నిర్వహించబడుతుంది, పైన పేర్కొన్న సెక్యూరిటీగా ఉంచిన ఆస్తిని "ఎక్కడ ఉన్నది అక్కడ ప్రాతిపదికన" మరియు "ఏది ఉంటే అదే" స్థితిలో విక్రయించబడుతుంది.
3. బహిరంగ ఇ-వేలంలో పాల్గొనాలంటే, కొనుగోలుదారులు/బిడ్డర్లు పాన్ కార్డు, ఒకవేళ కంపెనీ అయితే బోర్డు తీర్మానాల మరియు చిరునామా ధృవీకరణ కాపీలతో పాటు సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధరలో 10% మొత్తాన్ని రిఫండబుల్ ధరావతు సొమ్ము చెల్లింపు వివరాలను 21/08/2023 లోపు సమర్పించాలి.
4. బహిరంగ ఇ-వేలంలో సఫలం కాని మిగతా బిడ్డర్లందరి ఇఎండిని బహిరంగ ఇ-వేలం ముగిసిన 7 రోజుల లోపు ఎల్‌టిఎఫ్ రిఫండ్ చేస్తుంది. ఇఎండికి వడ్డీ చెల్లించబడదు.
5. సఫలమైన కొనుగోలుదారు/బిడ్డరు తన/దాని ఆఫర్‌లో 25% (ఇఎండితో కలుపుకొని) మొత్తాన్ని ముంబయిలో చెల్లించేలా "ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో డి.డి./పి.ఓ. రూపంలో 22/08/2023 న 18.00 గంటలకు లేదా ముందుగా, అంటే ఇ-వేలం రోజున లేదా మరుసటి రోజున, అనగా 22/08/2023 న డిపాజిట్ చేయాలి, ఈ డిపాజిట్‌ని ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్‌తో ధృవీకరించుకోవాలి, ఈ విషయంలో విఫలమైతే, వేలం విఫలమైనట్లుగా భావించబడుతుంది మరియు సఫలమైన సదరు బిడ్డరు యొక్క ఇఎండి జప్తు చేయబడుతుంది. చెల్లించవలసిన మిగతా సొమ్ము, అనగా కొనుగోలు ధరలో 75% మొత్తాన్ని కొనుగోలుదారు స్థిరాస్తి విక్రయం ధృవీకరించబడిన తేదీ నుంచి పదిహేనవ రోజున లేదా చట్టంలోని నిబంధనల ప్రకారం పొడిగించిన వ్యవధి లోపు ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్‌కి చెల్లించాలి.
6. ఈ ఆస్తిని సందర్శించేందుకు లేదా మరింత సమాచారం కోసం, ఆసక్తిగల బిడ్డర్లు అధీకృత అధికారి "పేరు – ఎల్లప్ప ఎం. ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ – ఆఫీస్: సాయి వసంత్ కాంప్లెక్స్, షాప్ నం.217 మరియు 218 బిర్లా కాంపౌండ్ కర్నూల్. సంప్రదింపు నం.:9000923339. మరియు అంకిత్ వెర్గ్ సంప్రదింపు నం. 8668943242. ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ – ఆఫీస్: 6 వ అంతస్తు, బృందావన్ బిల్డింగ్, ఫ్లాట్ నం.177, కలీనా, సిఎస్‌టి రోడ్, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, సాంతాక్రూజ్ (ఈస్ట్), ముంబయి – 400098." ఇ-వేలంలో ఏ దశలోనైనా, అధీకృత అధికారి బిడ్/ఆఫర్‌ని స్వీకరించవచ్చు/తిరస్కరించవచ్చు/మార్చవచ్చు/రద్దుచేయవచ్చు లేదా కారణం ఏదీ ఇవ్వకుండానే మరియు ముందుగా నోటీసు ఏదీ ఇవ్వకుండానే వేలంని వాయిదావేయవచ్చు.
7. వర్తించే చట్టం ప్రకారం ఆస్తిని అతని/ఆమె/సంస్థ పేరుతో కన్వే/డెలివర్ చేయడానికి చెల్లించవలసివున్న చట్టబద్ధ బకాయిలు, పన్నులు, ఫీజు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు తదితర వాటిని కొనుగోలుదార/బిడ్డరు చెల్లించవలసి ఉంటుంది.
8. సదరు బకాయిలు చెల్లించవలసిన బాధ్యత ఉన్న రుణగ్రహీత/గ్యారంటార్లు ఈ విక్రయ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8 (6) కింద నోటీసుగా పరిగణించవలెను.
9. పైన తెలియజేసిన బకాయిలను పూర్తిగా సదరు ఇ-వేలం తేదీకి ముందుగా చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను/సహరుణగ్రహీతలను/గ్యారంటార్‌లను/తనఖాదారులను ఇందుమూలంగా కోరడమైనది. సదరు బకాయిలు చెల్లించడంలో విఫలమైన పక్షంలో సర్ఫేసి చట్టం, 2002లోని నిబంధనల ప్రకారం ఆస్తిని ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ విక్రయిస్తుంది.
10. ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ నుంచి ముందుగా రాతపూర్వకంగా సమ్మతి తీసుకోకుండా నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులను విక్రయం, లీజు లేదా ఇతర రూపంలో బదిలీ చేయకుండా రుణగ్రహీతలను/సహరుణగ్రహీతలను/గ్యారంటార్‌లను/తనఖాదారులను ఇందుమూలంగా నిలువరించడమైనది.

తేదీ: 05.08.2023
స్థలం: విజయవాడ

సంతకంచేసినవారు
అధీకృత అధికారి
ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్